


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 22-12-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 88 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# భూ రక్షణ కోసమే సమగ్ర సర్వే

- భూ కబ్జాతో కొందరు రూ.కోట్లకు పడగలెత్తుతున్నారు
- ఆస్తుల రికార్డులు పక్కాగా ఉంటే అక్రమార్కులపై చర్యలు
- ప్రజల భూములకు ప్రభుత్వం పూర్తి రక్షణగా ఉంటుంది

## 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష' పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి



జగ్గయ్యపేట : సామాన్యుడి భూమికి రక్షణ కల్పించడం కోసమే ఏపీ ప్రభుత్వం 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష' పథకాన్ని తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వివరించారు. ఈ పథకాన్ని తక్కెళ్లపాడులో అట్టహాసంగా ప్రారంభించిన అనంతరం కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. రైతులు తమ వ్యవసాయ భూమిని ప్రాణంగా భావిస్తారని, అలాంటి భూమి రౌడీలకు, కబ్జాకోరులకు కల్ప తరువుగా మారిందని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల భూములను కబ్జా చేసే రాబందులు ఉన్నాయని, భూ కబ్జాతో కొందరు రూ.కోట్లకు పడగలెత్తుతున్నారని ఆయన అన్నారు. పైసా పైసా కూడబెట్టి సంపాదించిన భూమి వివాదంలోకి వెళ్తే ఎలా ఉంటుందో పాదయాత్ర సందర్భంగా చూసినట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. ఒకే భూమిని ఇద్దరు, ముగ్గురికి అమ్మిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని సీఎం గుర్తు చేశారు.

**రికార్డులు పక్కాగా ఉంటే..**

ఆస్తుల రికార్డులు పక్కాగా ఉంటే అక్రమార్కులపై చర్యలు తీసుకోవడం సులువవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల భూములకు ప్రభుత్వం పూర్తి రక్షణగా ఉంటుందని జగన్ హామీ ఇచ్చారు. ప్రజల ఆస్తుల రికార్డులు పదిలంగా ఉండాలనే ఉద్దేశంతో వందేళ్ల తర్వాత భూముల సర్వే చేపడుతున్నట్లు సీఎం జగన్ వివరించారు. వందేళ్లలో ఎన్నోమార్పులు వచ్చినా భూ రికార్డుల పరిస్థితి మారలేదన్నారు. కొత్తగా తీసుకొచ్చిన పథకంలో భాగంగా భూములను సర్వే చేయడానికి 16 వేల మంది సర్వేయర్లను సమగ్ర సర్వే కోసం వినియోగిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. భూ యజమానిపై ఒక్క పైసా కూడా భారం పడకుండా సర్వే కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన వివరించారు. ఈ క్రమంలో తక్కెళ్లపాడులో పైలెట్ ప్రాజెక్టు పూర్తయినట్లు సీఎం పేర్కొన్నారు.

**టైటిల్ ఇచ్చే హక్కు ఏ శాఖకూ లేదు**

భూమిపై టైటిల్ ఇచ్చే హక్కు ఏ శాఖకూ లేదని సీఎం జగన్ పేర్కొన్నారు. భూతద్దంతో వెతికినా తప్పుల్లేని విధంగా రికార్డులు ఉండేందుకు ఈ సర్వే చేపడుతున్నట్లు సీఎం వివరించారు. ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ మ్యాప్ ఇస్తామని ఆయన వెల్లడించారు. ప్రతి గ్రామంలోనూ రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించనున్నట్లు సీఎం వెల్లడించారు.

**ప్రతి భూమికి యునిక్ ఐడీ**

త చెప్పారు. 4,500 సర్వే బృందాలు సమగ్ర సర్వే కోసం పని చేస్తాయని ఆయన వెల్లడించారు. అత్యాధునిక పరికరాలతో 17,600 మంది రెవెన్యూ సిబ్బంది పని చేస్తారన్నారు. మూడు దశల్లో 2023 నాటికి

తరువాయి 2లో..

## సీఎం క్యాంపు ఆఫీస్‌లో జగన్ జన్మదిన వేడుకలు



తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతమ్ సవాంగ్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి తదితరులు సీఎం నివాసంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ధర్మాన కృష్ణదాస్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, ఆదిమూలపు సురేష్, తానేటి వనిత, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, తూర్పు ఇంచార్జ్ దేవినేని అవినాష్ తదితరులు హాజరయ్యారు. అంతకు ముందు పుట్టినరోజు సందర్భంగా టీటీడీ వేదపండితులు ముఖ్య మంత్రి జగన్‌కి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. తాడేపల్లి వైస్సార్ సీపీ కేంద్ర

తరువాయి 2లో..





# ఘనంగా ప్రారంభమైన 'వైఎస్సార్ క్రికెట్ కప్'

**ప్రతి వ్యక్తిలో వజ్ర సంకల్పం ఉండాలి**

**ప్రజల కష్టాలు తెలుసుకుని సంక్షేమ పాలన అందిస్తున్నారు**

**ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా పోర్ట్ స్టేడియంలో 'వైఎస్సార్ క్రికెట్ కప్' టోర్నమెంట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. కాగడ వెలిగించి టోర్నమెంట్‌ను ఎంపీ విజయసాయిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అవంతి శ్రీనివాస్, కురసాల కన్నబాబు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. నేటి నుంచి వచ్చే నెల 9 వరకు మ్యాచ్‌లు జరగనున్నాయి. టోర్నమెంట్‌లో 422 టీమ్‌లు పాల్గొంటున్నాయి.

ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి వ్యక్తిలో వజ్ర సంకల్పం ఉండాలని..దీనికి నిదర్శనం సీఎం వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. ఆయన ఎన్ని అవాంతరాలు, కష్టాలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకుని సంక్షేమ పాలన అందిస్తున్నారని తెలిపారు. యువశక్తి అంతా ఈ రోజు 'వైఎస్సార్ క్రికెట్ కప్' లో భాగస్వామ్యం అవుతున్నారని పేర్కొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గల్లీ స్థాయి నుంచి జాతీయ స్థాయికి సచిన్, ధోనీ లాంటి వారు ఎదిగారని తెలిపారు. ప్రతి ఏడాది ఇదే స్థాయిలో అన్ని క్రీడలు బాట్మింటన్, కబడ్డీ, టెన్నిస్ అన్ని రంగాల్లో నిర్వహిస్తామని వెల్లడించారు.

**వైఎస్సార్ అనే పేరులో ఒక వైబ్రేషన్ ఉంది : మంత్రి కురసాల కన్నబాబు**

వైఎస్సార్ అనే పేరులో వైబ్రేషన్ ఉందని, ఆయన పేరుతో క్రికెట్ పోటీలు నిర్వహించటం సంతోషంగా ఉందని మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. ఈ పోటీలు చరిత్రలో నిలిచిపోతాయని అభిప్రాయపడ్డారు. సోమవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా విశాఖలో వైఎస్సార్ క్రికెట్ కప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంపీ విజయసాయిరెడ్డి కాగడ వెలిగించి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అవంతి శ్రీనివాస్, కురసాల కన్నబాబు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నబాబు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు ఇంట్లో మనిషి జన్మదినంగా చేసుకున్నారన్నారు. ఈ పోటీలు వైఎస్సార్ సీపీ కార్యకర్తల కోసం పెట్టలేదని, క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ బైటకు తీయడం కోసం పెట్టారని స్పష్టం చేశారు.



**క్రీడల వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది : మంత్రి అవంతి**

" క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయి. మానసిక ఒత్తిడి తగ్గుతుంది.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వైఎస్సార్ క్రికెట్ కప్ పోటీలు పెడుతున్నాము. క్రికెట్ పోటీల వలన యువత లో ఉన్న నైపుణ్యం బైట పడుతుంది.

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలి" అని మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు.

# ఏపీలో కొత్తగా 214 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 214 కరోనా కేసులు నమోదయ్యాయి. ఒక్కరోజు వ్యవధిలో 40,295 నమూనాలను పరీక్షించగా తాజా కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో కొవిడ్ కేసుల సంఖ్య 8,78,937కి చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. 24 గంటల వ్యవధిలో కరోనా చికిత్స పొందుతూ గుంటూరు, కృష్ణా జిల్లాలో ఒకరు మృతిచెందారు. దీంతో రాష్ట్రంలో కొవిడ్‌తో మరణించిన వారి సంఖ్య 7,078కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో 422 మంది కరోనా నుంచి పూర్తిగా కోలుకోగా.. ప్రస్తుతం రాష్ట్రంలో 3,992 యాక్టివ్ కేసులున్నాయి. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1,13,01,105 పరీక్షలు నిర్వహించినట్లు ప్రభుత్వం బులెటిన్‌లో పేర్కొంది.






గ్రేటర్ విశాఖ 18వార్డులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 18 వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి పుక్కల ధనలక్ష్మి శంకర్ మరియు సుఖీభవ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పుక్కల శంకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాన్ని విజయనిర్మల, అక్రమాన్ని వెంకట్రావు మరియు ఫిషర్ మాన్ కార్పొరేషన్ డైరెక్టర్ పిర్రల విజయ చంద్ర మరియు యూత్ ఐకాన్ ఉమ్మడి కళ్యాణ్, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సీఎం పైనున్న అభిమానాన్ని చాటుకున్న 18 %ష్ట్ర%వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి ధనలక్ష్మి శంకర్ మరియు వయోవృద్ధులకు నిరుపేదలకు దుప్పట్లు మరియు వైయస్సార్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న క్రికెట్ మ్యాచ్ లకు హాజరవుతున్న క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేయడం ద్వారా సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగ్గా నిర్వహించారు.



**జగదాంబ జంక్షన్ లో సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా 29వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, చీరలు పంపిణీ చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్.**



**రామాలయం వీధి జంక్షన్ లో సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా 27వార్డ్ ప్రెసిడెంట్ కార్పొరేటర్ అభ్యర్థి నీలాపు సర్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నిరుపేద కార్యకర్తకు దుస్తులు పంపిణీ చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్.**



**జబ్బరతోట వీధి జంక్షన్ లో సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా 37వార్డ్ ఎస్.సి లీడర్ అశోక్ ప్రెసిడెంట్ నోళ్ల పోతు స్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్.**



**ఏ వీ ఎన్ కాలేజ్ దగ్గర, ప్రేమసమాజం లేపర్సీ హోమ్ లో సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా 36వార్డ్ ప్రెసిడెంట్ మాసిపోగు రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్**



**ప్రసాద్ గార్డెన్స్, దుర్గాలమ్మ గుడి దగ్గర లో సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా 35వార్డ్ ప్రెసిడెంట్ కార్పొరేటర్ అభ్యర్థి అలుపన కనక రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రోటరీ బ్లడ్ బ్యాంక్ వారిచే బ్లడ్ కాంప్ నిర్వహించిన ప్రోగ్రాం నకు హాజరైన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్. ఈ బ్లడ్ క్యాంప్ లో 43 బ్లడ్ యూనిట్స్ కలెక్ట్ చేయడం జరిగింది.**

## విశాఖలో హవాలా నగదు కలకలం

### - వివరాలు వెల్లడించిన ఏసీపీ ప్రేమ్ కాజల్



విశాఖపట్నం : విశాఖలో హవాలా నగదు కలకలం రేపింది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు జరిపిన తనిఖీల్లో వేర్వేరు చోట్ల భారీగా నగదుతో పాటు గంజాయి, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ప్రేమ్‌కాజల్ వివరాలు వెల్లడించారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. నగర పోలీసులు యాంటీ డ్రగ్ ప్రత్యేక డ్రైవ్‌లో నిర్వహించారు. ఈ తనిఖీల్లో 100 కిలోల గంజాయి, రూ.కోటి నగదు, 29.415కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గాజువాక ప్రాంతంలోని దువ్వాడ రైల్వే బ్రిడ్జి వద్ద దువ్వాడ పోలీసులు యాంటీ డ్రగ్ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా ఓ ఇన్నోవా కారులో 100 కిలోల గంజాయిని గుర్తించారు. కారుడ్రైవర్ గౌరవ్ (25)ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కారులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తి సుబ్బారెడ్డి అలియాస్ సురేష్ తప్పించుకున్నాడు. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

29.415 కిలోల వెండి ఆభరణాలు, భారీగా నగదు..

విశాఖ రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అల్లిపురం ప్రాంతంలోని ఓ లాడ్జిలోనూ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను గుర్తించిన పోలీసులు.. వారు ఉంటున్న గదిలో తనిఖీలు నిర్వహించగా రెండు బ్యాగుల్లో 29.415 కిలోల వెండిపట్టీలు, కుంకుమ భరిణెలు లభ్యమయ్యాయి. వీటికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నిందితులు హిమత్ సింగ్ రాథోడ్, సోహన్‌సింగ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అల్లిపురం బైడరా రోడ్డులోని ఓ హోటల్‌లో నిర్వహించిన తనిఖీల్లో భరత్‌కుమార్, రాజ్‌పురోహిత్, చోటారామ్‌ల అనే వ్యక్తుల వద్ద ఓ బ్యాగును గుర్తించి తనిఖీలు చేయగా రూ.కోటి నగదు ఉన్నట్లు గుర్తించారు. నగదు సంబంధించి సరైన సమాధానం చెప్పకపోవడంతో దాన్ని స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.



## "ఇ-స్పందన" నిర్వహించిన జివిఎంసి అదనపు కమిషనర్ రమణి



విశాఖపట్నం : పట్టణ పరిధిలో కరోనా వైరస్ వ్యాప్తి చెందుతుండడం వలన ప్రజల వద్ద నుండి విన్నపములు నేరుగా స్వీకరించేందుకు అవకాశము ఉండుటలేదు. కావున, దీన్ని దృష్టిలో పెట్టుకొని అంతర్జాల సహాయముతో ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల వద్ద నుండి విన్నపములు సోమవారం ఇ-స్పందన కార్యక్రమంలో జి.వి.ఎం.సి. అదనపు కమిషనర్ రమణి స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ఫిర్యాదులపై వివరణ ఇస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అదనపు కమిషనర్ తెలిపారు. ఇ - స్పందన కార్యక్రమంలో పట్టణ పరిధిలో పలు ప్రాంతాల నుండి మొత్తము 06 ఫిర్యాదులు రాగా, దీనిలో పబ్లిక్ వర్క్స్ విభాగానికి 01, పట్టణ ప్రణాళికా విభాగానికి 01, భూ గర్భ డ్రైనేజ్ విభాగానికి 01, ప్రజారోగ్య వెటరినరీ విభాగానికి 03 చెందినవి. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమిషనర్ వీటిపై తగుచర్యలు తీసుకునే నిమిత్తం సంబందిత అధికారులకు పంపారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు ఎం. వెంకటేశ్వరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసరు కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, డి.సి.(ఆర్.) రమేష్ కుమార్, జె.డి.(అమృత్) విజయ భారతి, ఎఫ్.ఎ మల్లికాంబ, డి.పి.ఓ. చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్నినిర్వహించిన ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వై. మంగపతి రావు

విశాఖపట్నం : జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమిషనర్ ప్రోగ్రామును ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వై. మంగపతి రావు టోల్ ఫ్రీ నం.1800-4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు. స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక వెంటనే సమర్పించు నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు /జోనల్ కమిషనర్లకు పంపించారు. ఇందులో మొదటవ జోనుకు 02, రెండవ జోనుకు 07, మూడవ జోనుకు 02, నాల్గవ జోనుకు 01, అయిదవ జోనుకు 03, ఆరవ జోనుకు 04, ఎనిమిదవ(భీమిలి) జోనుకు 01, మొత్తము 20 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులను కమీషనర్ డా. జి. సృజన ప్రధాన కార్యాలయ విభాగపు ఉన్నతాధికారులకు, జోనల్ కమిషనర్లకు పంపుతూ, స్వీకరించిన ఫిర్యాదులు 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి

## సీఎం క్యాంపు ఆఫీస్‌లో జగన్ జన్మదిన వేడుకలు













ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఉమ్మారెడ్డి వేకటేశ్వర్లు, పార్టీ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జననేత పుట్టిన రోజును స్వచ్ఛందంగా ఎక్కడికక్కడ ప్రజలు, కార్యకర్తలు పండుగలా చేసుకుంటున్నారు. ప్రజలను దగ్గరకు తీసుకున్న నాయకుడు ఇప్పుడు వారికి ధీమా ఇస్తూ పరిపాలిస్తున్నాడు. అందుకే ఈ పుట్టిన రోజు ప్రతి ఇంట్లో జరుగుతోంది. ప్రజల ఆకాంక్షలు లోతుగా అధ్యయనం చేసిన నాయకుడు కనుకే ఈ రోజు ఈ సుపరిపాలనలో భాగంగా ఏడాదిన్నరలోనే అనేక మార్పులు చేపడుతూ ప్రజలకు సంక్షేమం అందిస్తున్నారు. ఏ సమస్య లేకుండా 60 వేల కోట్ల నిధులు ప్రజల అకౌంట్‌కి చేరాయి. పారదర్శకత, అవినీతి నిర్మూలనపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారు' అని తెలిపారు. 'కోవిడ్ సమయంలో అన్ని రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడితే మన రాష్ట్రం త్వరగా కొలుకుంది. ఇది చూసి అధికారులు, నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. 3000 కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ చేపట్టిన ఘనత వైఎస్ జగన్‌ది. ఈ రోజు ఒక యువ నాయకుడు పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. గతంలో పవర్ కేంద్రీకృతం అయితే ఈ నాయకుడు వికేంద్రీకరణ చేసి ప్రజలకు పవర్ ఇచ్చారు. కోవిడ్ నేపథ్యంలో బ్లడ్ నిల్వలు తక్కువగా ఉన్నాయి.. అందుకే మేము ఈ రక్తదానం కార్యక్రమం చేపట్టాము. ప్రజలకు సేవ చేయండి అని మా నాయకుడు ఇచ్చిన పిలుపే ఈ సేవా కార్యక్రమాలకు నాంది. ఆయన వందేళ్ల పాటు ప్రజలకు సేవ చేస్తూ.. ఆరోగ్యాంగా ఉండాలి' అని కోరుకున్నారు.

## భూ రక్షణ కోసమే సమగ్ర సర్వే



సర్వే పూర్తవుతుందని సీఎం తెలిపారు. వివాదాల పరిష్కారానికి మండలానికి ఒక మొబైల్ మేజిస్ట్రేట్ బృందం ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం జగన్‌మెహన్‌రెడ్డి వివరించారు. ప్రతి భూమికి ఒక యునిక్ ఐడీ నెంబర్ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. డిజిటల్ రికార్డులను ట్యాంపర్ చేసే అవకాశం ఉండదని ఆయన వెల్లడించారు.

**అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గం**

సర్వే పూర్తయితే దేశానికి ఏపీ ఆదర్శంగా నిలుస్తుందని సీఎం జగన్ వివరించారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా భూ క్రయవిక్రయాలు జరిగేందుకు సర్వే చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సర్వే తర్వాత ఆస్తుల క్రయవిక్రయాలు గ్రామ సచివాలయాల్లోనే జరుగుతాయని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వ ముద్రతో ఉండే సర్వే రాళ్లు ఉచితంగా ఏర్పాటు చేస్తామని సీఎం వెల్లడించారు. అభ్యంతరాల విచారణ తర్వాత భూ యజమానికి శాశ్వత టైటిల్ ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. సర్వే ద్వారా భూయజమానుల వారసులకు వివాదరహిత భూమి అందుతుందని అన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా సర్వేపై ముందుకెళ్తామని సీఎం స్పష్టం చేశారు.

# ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

## పరవాడలో .....



పరవాడ : పరవాడ గ్రామం లో మన ఆంధ్ర ప్రదేశ్ గౌరవ ముఖ్య మంత్రి వర్యులు వై.ఎస్‌జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పరవాడ సంతబయులు వద్ద ముందుగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ వై.ఎస్ రాజ శేఖరరెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి తదిన అనంతరం సంతబయులు స్టేజి మీద పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతుల మీదుగా కేక్ కట్ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఎం.అల్.ఎ అదీప్ రాజ్ గారి మాట్లాడుతూ నవరత్న పథకాలనే కాకుండా ఎన్నో సంక్షేమ పథకాలను చేపడుతున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని అని అన్నారు. ప్రజలు కోరుకునే నాయకుడిలా, తండ్రికి తగ్గ తనయుడిగా, ప్రజలకు అండగా ఉంటూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన చేస్తున్నారన్నారు.

ఆయన చెప్పిన విధంగా నవరత్నాల పథకాలను అమలు చేసి అంతటితో ఆగకుండా ప్రజలకు కష్టాలను తీర్చే మరెన్నో సంక్షేమ పథకాలను చేపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రజల కష్టాలను తీర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అందరూ ఆశీస్సులు అందించాలన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని వయసుల వారికి ఏదో ఒక రూపంలో పథకాలను అందిస్తూ ప్రజా సంక్షేమ పాలన రథసారథిగా ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి లేని పాలన అందిస్తున్నారన్నారు. తదనాంతరం నూతనంగా నియమింపబడిన వాలంటీర్స్ కి నియామక పాత్రలు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఇసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బయలపూడి భగవాన్ జైరాం, పరవాడ జడ్పీటీసీ అభ్యర్థి పి.ఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు సిరిపురపు అప్పలనాయుడు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, వైసిపి మండల ఉపాధ్యక్షులు బొంది అచ్చిబాబు,మాజీ వైస్ ఎంపిపి చింతకాయల ముత్యాలు సుజాత, మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్ల కనకరావు, పరవాడ మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కోన రామారావు, వెన్నెల సన్యాసిరావు,పిఎమ్ సి చైర్మన్ పైల హరీష్, ప్రభుత్వ అధికారులు, గొర్లి గోపి,బంధంనాగేశ్వరరావు, కావలి అప్పలరాజు, కావలి వాసు, వెన్నెల సింహాద్రి, వై.సి.పి నాయకులు బండారు రామారావు,పైల నరేష్, పైల పైడం నాయుడు, చీపురుపల్లి శ్రీను, సిరిపురపు రాజేష్, పోతల అప్పలనాయుడు, వాలంటీర్స్, సచివాలయం సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు వైయస్సార్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



సీఎం జగన్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం మరియు 29 వ వార్డు మాజీ ప్రెసిడెంట్ ( వైస్సార్ సీపీ) మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యం లో 29 వ వార్డు జిల్లాపరిషత్ దగ్గర అమెరికన్ హాస్పిటల్ ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ముందుగా కేక్ కటింగ్ మరియు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసి 29 వ వార్డు లో కార్యకర్తల సమక్షములో....

జగన్ జన్మదిన వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, కనకల ఈశ్వర్ రావు, నీలపు లక్ష్మి, రెహానా, బొట్ట మల్లి, కోనబాబురావు, కోన వీరుబాబు, కిరణ్ కిట్టు, బమ్మిడి భార్గవ్, బంకు మూర్తి, పల్లా అప్పలరాజు, గిరి, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బవరంలో .....



సబ్బవరం: ముఖ్య మంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సంద ర్భంగా మండల కేంద్రం లోని 3 రోడ్ల కూడలి వద్ద సోమ వారం వైసీపీ పార్టీ సబ్బ వరం మండలం కవాటు ఆధ్వర్యంలో వైయస్. జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పాల్గొని ముందుగా వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే అధీప్ రాజ్ కేకు కట్ చేసి జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు పండు, రొట్టెలు,పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీయం జగన్ అనేక సంక్షేమ చేపట్టారని అన్నారు. నిరుపేదలకు త్వరలో ఇల్లు పట్టాలను పంపిణీ చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము, తుంపాల అప్పారావు, సబ్బవరపు నారాయణ మూర్తి, సబ్బవరపు ముత్యాలనాయుడు, ఆర్.వెంకట రావు, వడ్డాది అప్పల రాజు, గొర్లె అచ్చిం నాయుడు, గొంప దేముడు,విరోతి చిన అప్పలనాయుడు,మండల సముద్రం, డి.శ్రీనివాసరావు, కర్రి బాబు,పళ్ళ కృష్ణ, సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి),సబ్బవరపు నాగభూశనం, మహిళా నాయకురాలు బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 29వ వార్డ్ వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణరావు ఆధ్వర్యంలో...



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గం 29వ వార్డ్ వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అమెరికన్ హాస్పిటల్ ఓల్డ్ ఏజ్ హెూమ్ లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా దక్షిణ నియోజకవర్గ నాయకులు కొల గురువులు ( రాష్ట్ర మత్స్యకర కార్పొరేషన్ చైర్మన్) మరియు ద్రోణంరాజు శ్రీ వత్సవ్ (వైస్సార్సీపీ నాయకులు) పాల్గొని చకేక్ కట్ చేసి ఉదయం బ్రేక్ ఫాస్ట్ తో పాటు ,మధ్యాన్నం భోజనం , పండ్లు,స్వీట్స్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నాయకులు గొలగాని రవీశ్వ రరావు, 29వ వార్డ్ మాజీ ర్పొరేటర్ శ్రీమతి బుధాల అనురాధ,పల్లా రాధ, కొయ్య చిన్ని , డోప్ప సూరి బాబు, బులెట్ రవి, కటుముంచు తాతారావు, కొణతాల శ్రీను, ఆనంద్, ఎల్లజి ,బేవర మహేష్, సారిపిల్లి వెంకట రమణ, కట్ట శ్రీను ,కిలాని వెంకటేష్, అప్పలరాజు, తిరుమల రావు, రామకృష్ణ ,అశోక్ ,పైడి రాజు , బుజ్జి ,గండి ప్రకాష్ ,ఉమా , బోండాడ వెంకటరావు ,కండి పిల్లి సతీష్ ,చోలంగి శేఖర్ ,నడిపురి రాజు , మూర్తి,సురేష్ ,పల్లా రాజు ,గౌతమ్ , చిన్న ,గోలగాని సతీష్ ,ఉమా మహేష్ ,బొడ్డు ధనరాజు ,పిల్లల గోవింద్ , సాయి ప్రభ,సాయి సంతోష్, ముపర్తి శేఖర్, రోహిత్, వార్డ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమిలిలో .....



భీమునిపట్నం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా జీవిఎంసి భీమిలి జోన్ మూడవ వార్డ్ లో వైసిపి ప్రచార కార్యదర్శి. పిన్నింటి వెంకట రెడ్డి కొంద్రు రామ సూరప్పడు ఆధ్వర్యంలో ఘనంగా సిఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా పెద్ద బజార్, చిన్న బజార్ తోటవీది లలో ఉన్న వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివళులర్పించారు అనంతరం కేకు కట్ చేసి జగన్మోహన్ రెడ్డి జిందాబాద్, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేసి హ్యాపీ బర్త్ డే సి ఎం సార్ అంటూ జగన్మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనంతరం కేకు, స్వీట్స్ పంపిణీ చేశారు.

## - బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్మోహన్ రెడ్డి - ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

### - పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ - పలుచోట్ల రక్తదాన శిబిరాలు




పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో భాగంగా పేదలకు పండ్లు, రొట్టె లు పంపిణీ చేశారు. అలాగే మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే ధర్మశ్రీ చేతులమీదుగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు కేకులు కట్ చేసి వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల జ్యోతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. బుచ్చయ్య పేట, రావికమతం, రోలుగుంట మండలాలను జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు.




రక్తదానం లో పాల్గొన్న యువకుడికి సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

ఈ కార్యక్రమంలో...

ఎమ్మెల్యే సోదరుడు జయదేవ్, శరగడం సిమ్మి నాయుడు, ఏడువాక సత్యారావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పల్ల నర్సింగరావు, పుల్లేటి వెంకటరావు శ్రీకాంత్, గూనురు సత్య నారాయణ బొడ్డేడ సూర్య నారాయణ జ్యోతుల నెహ్రూ, చందు రాంబాబు, మల్ల శ్రీనివాసరావు, బుద్ధ గంగరాజు, రాపేటి త్రినాథ్, నడిపూరి దేముడు, సకలా సూరిబాబు పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సింహాచలం 98వవార్డు లో .....

### పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు



సింహాచలం : రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు 98 వ వార్డువైసీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సింహాచలం మెయిన్ రోడ్. లో వార్డ్ వై .ఎస్.ఆర్. పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి యర్ర వరహానరసింహం గారి ఆర్థిక సహాయంతో కేక్ కటింగ్ మరియు సేవ కార్యక్రమంలో భాగముగా 200 మంది పేద కుటుంబాలకు చీరలు మరియు దుప్పటలు పంచటం మరియు సుమారు 1000 మంది కి పైగా శ్రీ వరాహలక్ష్మి నరసింహస్వామి వారి పొంగలి ప్రసాదం పంచటం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్ ఛార్జ్ ఈటి శ్రీనివాసరావు, వార్డ్ అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు మరియు నగర కార్యదర్శులు ఇంకా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 34వ డివిజన్ అధ్యక్షులు తోటపద్మావతి ఆధ్వర్యంలో...



*మన ప్రియతమ జన హృదయనేత పూజ్యులు, గౌరవనీయులు, గౌరవ ముఖ్యమంత్రివర్యులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను 34వ.డివిజన్ అధ్యక్షులు శ్రీమతి. తోట.పద్మావతి ఆధ్వర్యంలో,అనాథ బాలలు, నిరాశ్రయులు సమక్షంన పాపాహెూమ్ ఆవరణలో కేక్ కట్టింగ్ కార్యక్రమం చేసి అనంతరం బాలలకు బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేయడం జరిగినది పాప హెూం నిర్వాహకులు అనాథ బాలలు,కార్యక్రమమునకు విచ్చేసిన వారందరూ వైయస్.జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ థాంక్యూ సీఎం సర్ అంటూ జేజేలు పలికినారు. పై కార్యక్రమంలో సీనియర్ నాయకులు,సీనియర్ మహిళ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.*

## కళ్ళద్దాలు పంపిణీ



సబ్బవరం : చినగొల్లలపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా 150మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 50మందికి కళ్ళజోల్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పుర్రి కనకరాజు, ఓ. శ్రీను, పి.రామకృష్ణ (ఆర్‌కె), ఎస్.కృష్ణ, యు.అప్పలనాయుడు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం జగన్మోహన్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)

# విజయభాను సంపాదకీయం

## గ్రామీణ విప్లవం దిశగా గమనం

1993 ఆగస్టు 15న ప్రధాని పీవీ ఎర్రకోట నుంచి ఇచ్చిన ప్రసంగం ఇది. తాను ప్రధాని అయిన తర్వాత రెండేండ్ల స్వల్ప వ్యవధిలో దేశం అంతరిక్ష ప్రయోగాలు మొదలుకొని ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయాది రంగాల్లో సాధించిన విజయాలను పీవీ ఈ ప్రసంగంలో వివరించారు. గ్రామీణ జీవితాల్లో విప్లవాత్మక మార్పు రావడానికి తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కూడా పీవీ వివరించారు.

మన స్వాతంత్ర్య దిన 46వ వార్షికోత్సవ సందర్భంగా మీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ శుభ సందర్భంలో మిమ్మల్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

ఆగస్టు 15న సాంకేతికరంగంలో మనం ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాం. ఇప్పటివరకు దూరదర్శన్‌లో రెండు ఛానళ్లు మాత్రమే ఉండేవి. ఈ రోజు నుంచి ఆరు ఛానళ్లు లభిస్తాయి. మన శాస్త్రవేత్తలు అంతరిక్షంలో ఒక అద్భుతం సాధించారు. మన శాస్త్రజ్ఞులు రూపొందించి తయారుచేసి ఇన్‌సాట్-బి ఉపగ్రహం భూస్థిర కక్ష్యలో ప్రవేశపెట్టబడింది. అదిప్పుడు పరిపూర్ణంగా పనిచేయడం ప్రారంభించింది. దాని ఫలితంగా, నేడు మీకు ఆరు ఛానళ్లు లభించాయి. కాలక్రమేణా దూరదర్శన్‌లో ఇంకా ఎక్కువ ఛానళ్లు మీరు పొందుతారు. శాస్త్ర, సాంకేతికరంగాల్లో మనం సాధించిన ఆత్మనిర్భరతకు ఈ ఉపగ్రహం ఒక నిదర్శనం మాత్రమే. ఉపగ్రహం కోసం మనకు క్రయోజెనిక్ ఇంజిన్ అనే ఒక యంత్రం అవసరమైంది. ఇంజిన్ కొనడంలో ఏ సమస్యా లేదు. కానీ, ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడంలో కొన్ని సమస్యలున్నాయి. మనకు సాంకేతిక పరిజ్ఞానం రష్యా నుంచి రావలసింది. అదిప్పుడో ప్రశ్నగా తయారైంది. దీంతో మన శాస్త్రజ్ఞుల హామీ ఆధారంగా ఇదే పరిజ్ఞానాన్ని మన దేశంలోనే రెండేండ్లలోగా అభివృద్ధి చేయాలని మనం నిర్ణయించాం. ఆ తర్వాత, ఇటువంటి ఉపగ్రహాల రూపకల్పన, తయారీ, ప్రయోగాలకు మనకే సమస్యా ఉండదు.

గత రెండేండ్లలో, భారత ప్రజానీకం సాధించిన విజయాలను మనమొకసారి చూద్దాం. మొదట మన ఆర్థికరంగాన్ని పరిశీలిద్దాం. మన నాయకులు, గత నలభై ఏండ్లుగా ఆర్థికవ్యవస్థకు వేసిన పునాది నేటికీ బలంగానే ఉంది. దాన్ని వక్రీకరించకుండా, అడ్డంకులు కల్పించకుండా ఉన్నట్లయితే వ్యవస్థ క్రమంగా అభివృద్ధి సాధిస్తుంది.

ద్రవ్యోల్బణంపై గట్టి అదుపు: రెండేండ్ల కంటే తక్కువకాలంలో ద్రవ్యోల్బణం 17 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం రూ.2000 కోట్ల నుంచి 2400 కోట్ల విదేశీ మారకద్రవ్య నిలువలున్నవి. అవి ఒకవారం రోజుల్లోనే ఖర్చయ్యేవి. ఇప్పుడు మన వద్ద రూ.21,000 కోట్లు, అంటే ఏడు బిలియను డాలర్ల విదేశీ నిలువలున్నాయి. స్వతంత్ర భారత చరిత్రలో మొదటిసారి వాణిజ్యఖాతాలో సమతుల్యం సాధించాం. ఇంతకుముందు మనము ఎక్కువ దిగుమతి, తక్కువ ఎగుమతి చేసేవాళ్లం. ఇప్పుడు ఇవి రెండూ సమాన స్థితికి వచ్చాయి. మేం చేపట్టిన కార్యక్రమాల్లో అత్యధిక భాగం పేదల కోసమే కేంద్రీకరించబడినాయి. జవహర్ రోజ్‌గార్ యోజన, ఇతర గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల కేటాయింపులను పెద్దఎత్తున పెంచాం.

బృహత్తర పారిశ్రామికీకరణ కార్యక్రమం: మన పారిశ్రామికీకరణ కార్యక్రమం 8 నెలల పాటు సాఫీగా ముందుకుసాగింది. అయితే, డిసెంబర్ 6, బొంబాయి బాంబు పేలుళ్ల వలన ఎదురుదెబ్బ తగిలి నిదానించింది. దేశంలో శాంతిభద్రతలకు భంగం కలిగితే బయటి ప్రజలు డబ్బును ఎందుకు పెట్టుబడిగా పెడతారు? మొదటి 8 నెలల ఉత్సాహం నీరుకారిందని తెలుస్తూనే ఉంది. కానీ, మొత్తమ్మీద మన పారిశ్రామికీకరణ కార్యక్రమం సంతృప్తికరంగానే ముందుకు సాగుతున్నది. నేడు దేశంలో 10,000 చిన్న, పెద్ద పరిశ్రమలు స్థాపించే ప్రతిపాదనలున్నాయి. వాటిని త్వరలోనే నెలకొల్పుతారు. పారిశ్రామికీకరణ వైపు మనం అడుగువేస్తూనే, మన కార్మికులకు కష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి. వారి కోసం ప్రత్యేకంగా రూ.2,000 కోట్లతో ఒక నిధిని ఏర్పాటుచేశాం.

ఆహారధాన్యాల ఉత్పత్తిలో రికార్డు: ఇప్పుడు నేను వ్యవసాయానికి వస్తాను. గత నలభై సంవత్సరాల రికార్డులన్నిటినీ ఈ ఏడాది వ్యవసాయోత్పత్తి అధిగమించింది. మొదటిసారిగా మన వ్యవసాయోత్పత్తులను ఎగుమతి చేస్తున్నాం.

## ఘనంగా మేడపాటి రవీంద్ర రెడ్డి పుట్టినరోజు వేడుకలు



పూర్ణామార్కెట్ : బిజెపి విశాఖ దక్షిణ నియోజకవర్గ కన్వీనర్ కొప్పల రామ్ కుమార్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు విశాఖ దక్షిణ నియోజకవర్గంలో పలు చోట్ల ఘనంగా జరిగాయి. ముందుగా 35 వ వార్డు కన్వీనర్ బొంగు మురళి రెడ్డి ఆహ్వానం మేరకు రవీంద్ర రెడ్డి పూర్ణ మార్కెట్ వద్ద గల దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో పూజ చేసి అక్కడ ఉన్నటువంటి భక్తులకు పులిహార పంపిణీ చేసినారు.

తదుపరి విశాఖ నగర కార్యదర్శి పల్లి శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో పాప హోమ్ లో గల పిల్లలతో మమేకమై వారి మంచిచెడ్డలను అడిగి తెలుసుకొని వారికి పుస్తకములు పెన్నులు బిస్కెట్లు చాక్లెట్లు పంచి వారి మధ్య సందడి చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలందరూ తమ జన్మదిన వేడుకలుగా కాకుండా సేవా కార్యక్రమాలు తోనే జరుపుకుంటామని ఈ జన్మదినం సందర్భంగా నగరం లో పలు సేవా కార్యక్రమాల లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్క కార్యకర్త కి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే జివిఎంసి ఎన్నికలలో మేయర్ స్థానం సాధించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కూడా కంకణబద్ధులై కృషి చేయాలని వారితో ప్రమాణం చేయించారు.

ఈ కార్యక్రమం లో రాష్ట్ర యువ మొర్చా కార్యదర్శి నెమాలి విశ్వతేజ, ప్రసాద్, కే.వీ.ఎస్. న్ , దళిత మోర్చా అధ్యక్షుడు చొక్కాకుల రాంబాబు, 36 వ వార్డు బీజేపీ అధ్యక్షుడు ఓదురి తులసి రామ్, 36 వ వార్డు ప్రధాన కార్యదర్శి డి హరీష్, 38వ వార్డు బీజేపీ అధ్యక్షుడు వాసుపల్లి రామారావు, బిజెపి నాయకులు బండి లేదా ప్రసాద్, 35 వ వార్డు బిజెపి నాయకులు కంజియ రమేష్, మహిళా నాయకురాలు గుజరాతి భారతి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



*ఆంధ్ర ప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్ ని పోలాకి మండలం నుండి కనక మత్స్య హచరీస్ అధినేత, ఆధ్యాత్మిక వేత సనపల సోమేశ్వరరావు అభినందించారు. వారితో తీర్లంగి శ్రీరామమూర్తి, పెడాడ అప్పల నాయుడు, కూన అప్పన్న, మెట్ట భాస్కర్ , తదితరులు ఉన్నారు.*

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దివిలి సెంటర్ లో కిసాన్‌జ్యోతి



పెద్దాపురం : డిల్లీలో రైతులు చేస్తున్న ఆందోలనకు మద్దతుగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దివిలి చంద్రమాంపల్లి సెంటర్ లో కాగడాలు, కొవ్వొత్తులతో కిసాన్ జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. చంద్రమాంపల్లి స్టేజ్ సెంటర్ నుండి చంద్రమాంపల్లి, దివిలి మెయిన్ రోడ్ లో ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు. ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కేదారి నాగు అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి దాడి బేబి ప్రసంగించారు. దేశవ్యాపితంగా రైతులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు లబిస్తుందని అన్నారు. రైతులు డిల్లీలో ఎముకలు కొరికే చలిలో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతున్నారని అన్నారు. దేశా నికి అన్నం పెడుతున్న రైతులను బిజెపి రోడ్డుపాలు చేస్తుందని అన్నారు. చలిని తట్టుకోలేక ఇప్పటి వరకూ 33 మంది రైతులు ప్రాణాలు విడిచారని అన్నారు. రైతులకు అండగా నిలవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు డి.క్రాంతి కుమార్, ఎస్.శ్రీనివాస్, మాగాపు నాగు, రేలంగి బుజ్జి, వెంకటేశ్వరరావు, పాపేశ్వర రావు, దేవా, ఎమ్. సత్తిబాబు, ద్వారంపూడి చెల్లారావు పాల్గొన్నారు.

## సమయం కవి

### స్నేహితుడు

నా స్నేహితుడు వరం
మూడ్ ఎప్పుడూ గరం గరం
గర్ల్‌ఫ్రెండ్‌తో ఆడుతుంటాడు సరసం
చదువంటే విరసం
నచ్చిన వంటకం పాయసం
ఎప్పుడూ చెప్పించుకుంటాడు జోస్యం
బలాదూర్ గా తిరగడం ఇష్టం
తెస్తాడు ఇంటికెంతో కష్టం
చేసిన ప్రతీ వ్యాపారంలో నష్టం
ఏ పనికి వుండకూడదు ఇష్టం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : అష్టమి రా.7.46; ఉ.భా.తె.3.31; ఉ.వ.11.57ల 1.40.

మంగళవారం 22-12-2020

**మేషం** : దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహ కారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం.

**వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి అగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆకస్మికంగా ప్రయాణం చేయవలసి వస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.

**మిథునం** : కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. నిరుద్యోగులకు బోనస్ ప్రకటనల పట్ల అప్రమత్తత చాలా అవసరం.

**కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులెదుర్కోవలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం.

**సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి.

**కన్య** : భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

**తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం.

**వృశ్చికం** : నిరుద్యోగులకు బోగస్ ప్రకటనల పట్ల అప్రమత్తత అవసరం. సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఒక ప్రకటన మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. క్రీడల పట్ల ఆసక్తి పెరుగును. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది.

**ధనుస్సు** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. కొత్త ఆదాయ మార్గాలు అన్వేషిస్తారు. విలువైన వస్తువులపై దృష్టి సారిస్తారు. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం ఆర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు.

**మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కానుకలు, శుభా కాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపునపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం.

**కుంభం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపారస్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగుమతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసివస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.

**మీనం** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

## విశాఖ పోర్ట్ ట్రస్ట్ కు నూతన డిప్యూటీ చైర్మన్ గా దుర్గేష్ కుమార్ దుబే బాధ్యతలు స్వీకరణ



విశాఖపట్నం : దుబె 2006 బ్యాచ్ కు చెందిన భారతీయ రైల్వేస్ ట్రాఫిక్ విభాగపు అధికారి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో వివిధ హోదాలలో ఆయన విధులు నిర్వర్తించారు. 2008-2011 మధ్య బిలాస్పూర్ లో డివిజనల్ ఆపరేషనల్ మేనేజర్ గా విధులు నిర్వర్తించారు. 2011-13 మధ్య ప్రయాగ్ రాజ్ లో ప్రాంతీయ కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2014-17 లో ఝాన్సీ లో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్ డిప్యూటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించటానికి ముందు, ఆయన ఉత్తర మధ్య రైల్వే స్ పరిధిలోని ప్రయాగ్ రాజ్ లో డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ గా బాధ్యతలు నిర్వర్తించారు.



*విశాఖ శ్రీ శారదాపీఠం అనుబంధ శ్రీ సచ్చిదానంద వేద విద్వాన్ మహాసభ పరీక్షల్లో ఉత్తీర్ణులైన చండీ పారాయణదారులకు వైదుష్య పత్రాలను అందజేస్తున్న పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి*

## రాష్ట్ర స్థాయి మొదటి స్థానం విశాఖదే - కే.ఎన్.ఆర్




ములగాడ: 27వ రాష్ట్ర స్థాయి కిక్ భాక్సింగ్ పోటీల ముగింపు కార్యక్రమానికి గాజువాక నియోజకవర్గ బీజేపి కన్వీనర్, రాష్ట్ర కిక్ భాక్సింగ్ సంఘం అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు , మల్కాపురం సి.ఐ దుర్గా ప్రసాద్ ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు అతిథుల చేతులమీదుగా మెడల్సు, సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీలలో విశాఖ జిల్లా మొదటి స్థానం, తూర్పు గోదావరి జిల్లా రెండవ స్థానం,గుంటూరు జిల్లా మూడవ స్థానం కైవసం చేసుకున్నారని మొదటి స్థానంలో నిలిచిన విశాఖ కిక్ భాక్సింగ్ క్రీడాకారులను కోచ్ లను, రిఫరీలను, జడ్జిలను అభినందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ నేషనల్ సీనియర్ కోచ్ ఆనంద బాలు,నిర్వాహకులు సునీల్ కుమార్,సీనియర్ మాస్టర్ పోలరాజు,రిఫరీలు దుర్గ,ఉమామహేశ్వ రరావు, జోగారావు, నారాయణ రావు , అప్పారావు , కార్పొరేటర్ అభ్యర్ధి ప్రశాంతి, ములకలపల్లి. ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌రాక్ కు బాక్సైట్ సరఫరా ఎక్కడ నుండి చేస్తారో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించాలి

## - బాక్సైట్ సరఫరా పై జిఒ 89 ఎందుకు?

## - ఏజెన్సీ బాక్సైట్ జోలికొస్తే ఖబడ్దార్ : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్




పాడేరు : అరకు వేలి లో మాజీ మంత్రి కిడా రి శ్రావణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ బాక్సైట్ తవ్వకాలకు రాష్ట్ర ప్రభుత్వం మొగ్గు చూపుతుందని ఈ ప్రభుత్వానికి గిరిజనుల ప్రజా ఆగ్రహం తప్పదని గిరిజన ఎమ్మెల్యేలు స్పందించాలి.. అన్ రాక్ ప్రాజెక్టుకు బాక్సైట్ సరఫరా ఎక్కడ నుండి చేసేందుకు ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ రాక్ ప్రాజెక్ట్ కు బాక్సైట్ సరఫరా చేసేందుకు ఇతర మార్గాలు అన్వేషించాలాని కోరుతూ ఉన్నత స్థాయి సీనియర్ అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని, బాక్సైట్ ఎక్కడ నుండి త్వవుతారో, ఎలా సరఫరా చేస్తారో ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బాక్సైట్ సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుండటంతో ముఖ్యమంత్రి ద్వంద్వ వైఖరి బహిర్గతమైందన్నారు. తాజాగా బాక్సైట్ పై ప్రభుత్వ వైఖరితో గిరిజనులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలోని బాక్సైట్ జోలికొస్తే తరమడం తప్పదని ప్రభుత్వానికి హెచ్చరించారు. బాక్సైట్ జిఒ 97రద్దు చేశామని గొప్పలు చెప్పుకుంటూ ఓవైపు అన్ రాక్ ప్రాజెక్టుకు బాక్సైట్ సరఫరా కోసం ఆలోచించడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ రాక్ కంపెనీపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర గిరిజనుల ప్రయోజనాలపై లేదని విమర్శించారు. అల్ ఖైమాతో బాక్సైట్ ఒప్పందం చట్ట వ్యతిరేకమైందని కంట్రోలర్ ఆఫ్ ఆర్డిడిట్ జనరల్ (కాగ్) సహితం తప్పు పట్టినప్పటికీ, ఇప్పుడు అన్ రాక్, అల్ ఖైమాకు ఎలా న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం చట్ట విరుద్ధమని అన్నారు. గతంలో బాక్సైట్ ను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున గిరిజనుల ఉద్యమంతో జిఒ 97రద్దు చేసి, ఇప్పుడు 6మంది ఉన్నత అధికారులతో కమిటీ ఏర్పాటు చేయడం దారుణమని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జిఒ 89పై గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపి వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆన్‌రాక్ కు బాక్సైట్ సరఫరాకు సూచనలు, రస్ అల్ ఖైమా తో ఎలా వ్యవహరించాలని, ఎలాంటి చర్యలు చేపట్టాలన్న అంశంపై జిఒ 89ను డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని పేర్కొన్నారు. కమిటీకి ఛైర్మన్ గా ముఖ్య కార్యదర్శి మైనింగ్ శాఖ, సభ్యులుగా మరో 5మందిని రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు వాలీ పార్టీ ప్రెసిడెంట్ శెట్టి బాబురావు చట్టు అప్పలరాజు శెట్టి లక్ష్మణుడు సాగర సుబ్బారావు పాంగి పాండు రంగ స్వామి మంద్యాగురు స్వామి శ్యామ్ కూడా వెంకటరావు సూర్యకాంతం సాగర సత్యవతి మురళి సాగర్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలభానుమూర్తి కి స్టేట్ సీఆర్ఓ ప్రశంసాపత్రం



సింహాచలం : డిసెంబర్ 24న నేషనల్ కన్జుమర్ డే సందర్భంగా విశాఖపట్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డిసెంబర్ 21న రాష్ట్ర వినియోగదారుల హక్కుల సంస్థ కమిటీ ఆధ్వర్యంలో శిక్షణ మరియు అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా వినియోగదారుల కోర్టు జెడ్జి శ్రీమతి సూర్య భాస్కరం, సీఆర్ఓ అధ్యక్షులు వికాస్ పాండే ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ సిఇఓ నాగార్జున సాగర్, జిల్లా పౌర సరఫరా అధికారి శివ ప్రసాద్, సీఆర్ఓ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొర్లె.శ్రీనివాసనాయుడు హాజరుకాగా సీఆర్ఓ స్టేట్ కమిటీ చేతుల మీదుగా వినియోగదారుల హక్కుల సంస్థ చిన గదిలి మండల కన్వీనర్ విజినిగిరి. బాల భానుమూర్తి 2020 సంవత్సరంలో చేసిన సేవలను గుర్తించి ప్రశంసాపత్రం అందజేశారు.

# ఎమ్మెల్యే ధర్మశ్రీ కి అభినందనలు



ఎమ్మెల్యే ధర్మ శ్రీని సత్కరిస్తున్న శరగడం వెంకట సాయి కృష్ణ

చోడవరం : చాణక్య ఫౌండేషన్ 2020 గాను బెస్ట్ లీడర్ షిప్, బెస్ట్ పొలిటిషన్ గా స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అవార్డు పొందడం పట్ల ఆయన అభిమానులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపు తున్నారు.

ఇందులో భాగంగా గజపతి నగరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు శరగడం వెంకట సాయి కృష్ణ ఎమ్మెల్యే ధర్మశ్రీని గాజువాకలో తన స్వగృహంలో సోమవారం కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఉత్తమ సేవలు చేసి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని సాయి కృష్ణ ఆకాంక్షించారు.

# రక్తదానం చేసిన కాప్స్‌రాక్స్ యువకులు



అనకాపల్లి : పట్టణంలో కాప్స్ రాక్స్ మెగా రక్తదానం నిర్వహించారు. ఆదివారం గొర్లి శేఖర్, నల్లా శ్రీనివాసరాజా, కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సుమారు వందమంది రక్తదానం చేపట్టారు. ఈ రక్తదాన శిభిరాన్ని వైసీపీ నాయకులు పలకా రవి ప్రారంభించారు. గొర్లి, సూరిబాబు, తాకాశి ఉమా మహేశ్వరరావు, రక్తదానం చేసిన వారికి మెమొంటోలు అందజేసారు. ఈసందర్భంగా పలకా రాము, కొట్ని అయ్యన్నదొర, తదితరులు మాట్లాడుతూ కాపులు అనేక విదాలుగా సమాజానికి ఉపయోగపడుతున్నారని చెప్పారు. మరిన్ని రక్తదాన శిభిరాలు నిర్వహించి ప్రాణదాతలు అయ్యేందుకు యువకులు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంట గోవింద్,తిమ్మాపాత్రుని రమేష్, మజ్జి చిట్టి,వేలం నూకరాజు,జాజుల రమేష్, ఉగ్గిన అప్పారావు పాల్గొన్నారు.బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాపులు అనేక విధాలుగా సమాజానికి ఉపయోగ పడ్డారని రక్తం దానం చేయడం ద్వారా ప్రాణదాతలు అవడం కాపులు గర్వించదగ్గ విషయమని అన్నారు.

ఈ కార్యక్రమానికి తర్రా పెంటారావు,తిమ్మాపాత్రుని జయసూర్య,మద్దాల రాంజీ,యర్రంశెట్టి కాళీ,కలగా నూకేష్, సాదుపుడి గణేష్, గటిరెడ్డి శ్రీను,చిన్ని శ్రీను,శంకర్ల దీపు,దొండ బాబీ,దాసరి లహరి సాయిరాం,జానపరెడ్డి సోమేశ్,పలకా మణికంత ,కప్స్ రాక్స్ కుటుంబ సభ్యులకు,కప్స్ రాక్స్ యువత పూర్తి సహకారాన్ని అందజేశారు. చాలా దూర ప్రాంతాల నుంచి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పెద్దమల్ల నవీన్,పుల్లేటి సతీష్,కోసర తాతారావు, ఎర్రంశెట్టి గోపి,ఆకుల రమేష్,ఠాగూర్,పోతు మహేష్ లకు అనకాపల్లి కప్స్ రాక్స్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అలాగే ఇంత మంచి కార్యక్రమాన్ని తసుబల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తసుబల్లి శివ శంకర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సతీసమేతంగా రక్తదానం చేసిన వాకాడ సతీష్ కి అనకాపల్లి కప్స్ రాక్స్ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

## వైసీపీ మహిళా నాయకురాలు బంతికోల పద్మ



సబ్బవరం : మండల కేంద్రంలో దుప్పట్లు పంపిణీ చేసిన మండల మహిళా నాయకురాలు బంతి కోల పద్మ శ్రీ గణేష్ దుర్గా నగర్ లో సోమవారం ముఖ్యమంత్రి జగన్నన్న జన్మదిన వేడుకలు వైసీపీ మహిళా నాయకురాలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జగన్ జన్మదిన వేడుకలలో బి.పద్మ పాల్గొని అత్యంత ఆనందోత్సాహంగా కేకుని కట్ చేసి ఉత్సాహంగా ఒకరికొకరు తినిపించుకున్నారు అనంతరం ఆమె దేవాలయాల్లో ఉన్న సాధువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకురాలు పద్మ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలే కాకుండా అభివృద్ధి ని కూడా చేసి చూపిస్తుందన్నారు నేడు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయ లేనిది మన జగన్నన్న చేస్తున్నారని అన్నారు రాష్ట్రంలో నిరు పేదలకు ఇళ్ళ స్థలాలే కాకుండా ఇల్లు కట్టి ఇవ్వడం గొప్ప చరిత్ర అన్నారా మె ఇవి అన్ని చూసి ఓర్వలేక కొంతమంది స్వార్ధ పరులు పధకాలను అడ్డుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ దుర్గా నగర్ వాసులంతా పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వల్లీ దేవసేన సమేత

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం గ్రామంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుబ్రమణ్య స్వామివారి షష్టి కారణంగా వేకువజాము నుంచి శ్రీ స్వామి,అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించి, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో వేకువ జాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని వారి మొక్కులు తీర్చుకున్నారు.తదనంతరం మధ్యాహ్నం శ్రీ స్వామివారి అమ్మవారి మూల మూర్తులకు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం లక్ష బిల్వార్చన నిర్వహించారు. తిరిగి రాత్రి ఏడు గంటలకు శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం కోవిడ్ నిబంధనలను అనుసరించి ఎవరు ప్రత్యక్షంగా పాల్గొనకుండా పరోక్ష సేవగా భక్తులు కళ్యాణం వీక్షించే విధంగా ఆలయ ప్రాంగణంలో ఎల్ సి డి లైవ్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.అదే విధముగా భక్తులకు యూట్యూబ్ లింక్ వాట్సాప్ ద్వారా పంపించి శ్రీ స్వామివారి కళ్యాణం వీక్షించే విధముగా ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేశారు.ఈ వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలలో ప్రత్యక్షంగా అతి కొద్ది మంది భక్తులు మాత్రమే పాల్గొన్నారు.

# పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డిని పరామర్శించిన మంత్రి అవంతీ



భీమునిపట్నం: భీమిలి పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి ఆరోగ్యం బాగులేక చికిత్స పొంది హాస్పిటల్ నుండి డిచ్చార్జి అయిన వెంకటరెడ్డి ని జీరుపేట ఇంటికి వెళ్లి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్, కుమార్తె ప్రియాంక శ్రావణ్, ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా రెస్ట్ తీసుకోమని ఆరోగ్యం కోలుకున్న తరువాత రాజకీయాలు లో చూసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ అధ్యక్షుడు బింగి.హరి కిరణ్ రెడ్డ్, ఆర్. ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 38వ వార్డులో జననేత జగనన్న జన్మదిన శుభాకాంక్షలు



విశాఖపట్నం : 38 వ వార్డు లివైఎస్‌ఆర్సిపి నాయకురాలు, జోన్.3 టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు బెహరా వెంకటరత్నం ఆధ్వర్యంలో జననేత జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ 38 వార్డు వైస్సార్ సీపీ కార్యకర్తలు అందరితో కలిసి లివిశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదగా కేక్ కటింగ్‌లి చేయించి అనంతరం పేదలకు, వృద్ధులుకు, చీరలు, బియ్యం మరియు దుప్పట్లు పళ్ళు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యం గా నవ్యాంధ్రప్రదేశ్ చరిత్రలో నూతన అధ్యాయాలు సృష్టిస్తోన్న సాటిలేని జననేత జగన్ కి జన్మదిన శుభాకాంక్షలుతెలుపుతూ ఇలాంటి మంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన 38 వ వార్డు కార్యక్రమాన్ని జయప్రదం చేసిన జోన్.3 టి. ఎల్. ఎఫ్ అధ్యక్షురాలు బెహరా వెంకట రత్నం కార్యకర్తలకు ప్రజలకు, అభిమానులకి, స్థానిక ప్రజలకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు వైజాగ్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ రాజు పాత్రుడు,38 వార్డు ప్రెసిడెంట్ సన్యాసి రావు, టేకు ప్రసాద్, మారోజు శ్రీనివాస్, ఆదిల్, చిన్ని క్రిష్ణ, సాయి, ఈశ్వరమ్మ, మున్ని, అరుణ, కనకమహాలక్ష్మి స్థానిక ప్రజలు అభిమానులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు తాత్కాలికంగా నిలిపివేయండి

నాతవరం : వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో 15 రోజుల పాటు ఉపాధి హామీ పనులు నిలిపివేయాలని టీడీపీ నాయకులు పారుపల్లి కొండబాబు అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి కోతలు జరుగుతున్నాయని, కూలీలు దొరక్కపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ఉపాధి హామీ పనులు 15 రోజుల పాటు వాయిదా వేయాలని కోరారు.

# ఘనంగా సియం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## - పేదలకు, అనాధులకు, రోగులకు పండ్లు, దుస్తులు పంపిణీ
## - సంబరాల్లో మునిగిన వైకాపా శ్రేణులు




గాజువాక: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్నోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో పలు వార్డులలో వైయస్ జగన్ పుట్టిరోజు వేడుకలను నిర్వహించారు. ప్రధాన కూడలిలలో నిర్వహించిన ఈ వేడుకలలో వైకాపా శ్రేణులు భారీ కేక్‌లను కట్ చేసి, మిఠాయిలను పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఉచిత నేత్ర వైద్య శిభిరాలు, రక్తదాన శిభిరాలతోపాటు, పేదలకు దుస్తులు, దుప్పట్లు, రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసారు. ప్రజాసంకల్పయాత్రలో ప్రజలు కష్టాలను తెలుసుకొని, ఇచ్చిన హామీ లను ఏడాదిన్నర పాలనలో నెరవేర్చి రాష్ట్ర ప్రజల గుండెలలో సుస్థిర స్థానాన్ని సంపాదించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ చరిత్ర సృష్టించారని అన్నారు. బడుగుబలహీనవర్గాలవారికి అందుబాటులో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ఘనత జగన్ కు దక్కుతుందని అన్నారు. నవరత్నాలు పేరుతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ అందుబాటులో తెచ్చేవిధంగా, పరిపాలన సౌలభ్యంకోసం సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థను తీర్చిదిద్దిన మహానేత జగన్ అని కొనియాడారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మూడు రాజధానులు ఏర్పాటుకు అడుగులు వేస్తున్న అలుపెరగని బాటసారి, తండ్రికి తగ్గ తనయుడు జగన్ అని కొనియాడారు. భావి భవిష్యత్ కోసం తపించే ముఖ్యమంత్రి జగన్‌కు ఆ భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని, నిండునూరేళ్ళు ఆయూరారోగ్యాలతో అష్టైశ్వర్యలతో జీవించాలని, రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. వార్డు వైకాపా అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు, ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నియోజకవర్గ ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, విధ్యార్థి విభాగం నాయకులు తిప్పల వంశీ లు పాల్గొని జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమం, పరిపాలనరాజధానిగా విశాఖ, సచివాలయ వ్యవస్థపై, రానున్న కాలంలో జగన్ చేపట్టనున్న కార్యక్రమాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా కార్పోరేటర్ అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు, ముఖ్యనాయకులు మహిళానేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో.....వైకాపా పార్టీకార్యాలయంలో జగన్ పుట్టిన రోజులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీకేక్‌ను కట్ చేసి జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసారు. పేదలకు చీరలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు దేవన్,వంశీ, మహిళా నేతలు బిసి కార్పోరేషన్ డైరెక్టర్లు అండిబోయిన లక్ష్మి ఈగలపాటి యువశ్రీ, వార్డు కార్పోరేటర్ అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

66వ వార్డులో....జగన్ పుట్టిన రోజు సంధర్భంగా వార్డు వైకాపా కార్పోరేటర్ అభ్యర్థి షౌకత్ ఆలీ ఆధ్వర్యంలో ఉచితనేత్ర వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిప్పల నాగిరెడ్డి పాల్గొని ప్రారంభించారు.

మహిళనేతల ఆద్వర్యంలో..... జగన్ పుట్టినరోజు వేడుకలును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాధలకు దుప్పట్లును పంచిపెట్టిరు. రాష్ట్ర వైకాప మహిళా విభాగం కార్యదర్శి గంగుల రోజారాణి ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళ నేతలు ఇసుకపాటీ మీరా, జుట్టు లక్ష్మి, ఈశ్వరి, ఇ.ముంతాజ్, బేగం కొండపల్లి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో జగన్ జన్మదిన వేడుకలు



కొయ్యూరు : మండల కేంద్రంలో ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు కళామందిరం ఆవరణలో జరిగిన కార్యక్రమానికి వైసిపి మండల మహిళా నాయకురాలు, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ జగనన్న పాలనలో మంచి సుపరి పాలన అందిస్తున్నారని అన్నారు. అభివఅద్ధి వైపు దూసుకుపోతున్న అన్నారు. వైసిపి నేత రమేష్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో సచివాలయ ఏర్పాటు చేసి, వాలంటీర్ల ను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి అర్హులైన జాబితాను గుర్తించి సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అనంతరం కేక్ కోశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అభ్యర్థి వారా నూకరాజు, గాడి సత్తిబాబు, చిన్నారావు బల్ల ప్రసాద్‌తో పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## గండిపేటలో
# తాగునీటి కష్టాలు

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం భీమబోయినపాలెం శివారు గండిపేటను తాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. గ్రామంలో 200 కుటుంబాలకు రెండు బోర్లు ఉన్నప్పటికీ ఒక్కటే పని చేస్తుంది. ఆ నీటిని తాగితే కీళ్ల నొప్పులు వంటి సమస్యలు తలెత్తుతున్నట్లు వాపోతున్నారు. దీంతో కొందరు వాహనాలపై ఎనిమిది కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రైవేటు వాటర్ ప్లాంటు వద్దకు వెళ్లి 20 లీటర్ల బాటిల్‌ను రూ.15 చొప్పున కొనుగోలు చేస్తున్నారు.

# సబ్బవరంలో సీయం జగన్ జన్మదిన వేడుకలు



సబ్బవరం : ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సంద ర్భంగా మండల కేంద్రం లోని 3 రోడ్ల కూడలి వద్ద సోమవారం వైసీపీ పార్టీ సబ్బవరం మండలం కవాటు ఆధ్వర్యంలో వైయస్. జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పాల్గొని ముందుగా వైయస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే అధీప్ రాజ్ కేకు కట్ చేసి జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు పండు, రొట్టెలు,పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీయం జగన్ అనేక సంక్షేమ చేపట్టారని అన్నారు. నిరుపేదలకు త్వరలో ఇల్లు పట్టాలను పంపిణీ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము, తుంపాల అప్పారావు, సబ్బవరపు నారాయణ మూర్తి, సబ్బవరపు ముత్యాలనాయుడు, ఆర్.వెంకట రావు, వడ్డాది అప్పల రాజు, గొర్లె అచ్చిం నాయుడు, గొంప దేముడు,విరోతి చిన అప్పలనాయుడు,మండల సముద్రం, డి.శ్రీనివాసరావు, కర్రి బాబు,పళ్ళ కృష్ణ, సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి),సబ్బవరపు నాగభూశనం, మహిళా నాయకురాలు బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురంలో ఘనంగా సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ప్రజా సంక్షేమమే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యం : ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు



అచ్యుతాపురం : ప్రజా సంక్షేమమే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి రమణమూర్తి రాజు (కన్న బాబురాజు) అన్నారు. సోమవారం స్థానిక వైసిపి కార్య లయంలో జరిగిన సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన కేక్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి చైర్మన్ యు.సుకుమారవర్మ (తేజ), మండల వైసీపీ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు




భీమునిపట్నం: ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరు క్రైస్తవులు ప్రత్యక్షంగా ,క్రైస్తవేతరులు పరోక్షంగా జరుపుకొనే ఏకైక పండగ క్రిస్మస్ యువ టీవీఅని విజయనగరం జి వి పి -సీతం కాలేజీల ఛైర్మన్ డాక్టర్ ఎం శశిభూషన్ అన్నారు సోమవారం సంగి వలస లో భీమిలి పాస్టర్ ఫెలోషిప్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనముగా జరిగాయి తొలుత క్రిస్మస్ పాటలు పాడి ప్రార్థనలు చేశారు అనంతరము మధురవాడ దైవసేవకులు డాక్టర్. ఎన్ డేవిడ్ రాజు ప్రసంగిస్తూ యేసు క్రీస్తు మానవాళిని రక్షించేందుకు దివినుండి భువికి వెంచేసారని ఆయన పండగ ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా చేసుకుంటున్నారని అన్నారు అనంతరం డా శ శి భూషణ్ డా శ్రీరామ మూర్తి కి సన్మానం చేశారు ఈ కార్యక్రమములో అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ డి జే మోహన్ కుమార్ పి ఎమ్ జాకబ్ టి సంతోష్ పాల్ పాస్టర్లు పి ఎస్ ప్రసాద్ జాషువా దానియేలు జాన్ కాంతయ్య జాన్ అప్పారావు భీమవరం పి ఎస్ విజయకుమార్ డి జే ప్రశాంత్ కుమార్ తీమోతి జోన్ పాల్ జోసెఫ్ బర్న్ బాస్ రత్నారాజు సుధాకర్ జాన్ పి చార్లీ తదితరులు ప్రార్థించారు అనంతరం ఎల్ ఎం చర్చ్ తగరపువలస పెద్దలు పిఎస్ లాజరస్ భహుమతులు సేవకులకు అందించారు.

# పశ్చిమలో సి యం జగన్ మోహన్ రెడ్డి పుట్టిరోజు వేడుకలు



ములగాడ: ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్నోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 40,58,59,60,61,62,63, వార్డుల వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో సోమవారం వైయస్ జగన్ పుట్టిరోజు వేడుకలను నిర్వహించారు. వాడవాడలలో నిర్వహించిన ఈ వేడుకలలో వైకాపా శ్రేణులు భారీ కేక్‌లను కట్ చేసి, మిఠాయిలను పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి, పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అన్నసమారాధన, రక్తదాన శిభిరాలతోపాటు, పేదలకు దుస్తులు, దుప్పట్లు, రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసారు. ఏడాదిన్నర పాలనలో ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చి రాష్ట్ర ప్రజల గుండెలలో సుస్థిర స్థానాన్ని సంపాదించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. ప్రజాసంకల్పయాత్రలో ప్రజలు కష్టాలను తెలుసుకొని, ఇచ్చిన హామీ లను నెరవేర్చుతూ, ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి పేదల కన్నీల్లు తుడిచిన మహానేత అని అన్నారు. నవరత్నాలు పేరుతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ అందుబాటులో తెచ్చేవిధంగా, పరిపాలన సౌలభ్యంకోసం సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థను తీర్చిదిద్దిన మహానేత జగన్ అని కొనియాడారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పంతో మూడు రాజధానులు ఏర్పాటుకు అడుగులు వేస్తున్న అలుపెరగని బాటసారి, తండ్రికి తగ్గ తనయుడు జగన్ అని కొనియాడారు. భావి భవిష్యత్ కోసం తపించే ముఖ్యమంత్రి జగన్‌కు ఆ భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని, నిండునూరేళ్ళు ఆయూరారోగ్యాలతో అష్టైశ్వర్యలతో జీవించాలని, రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. వార్డు వైకాపా అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు, ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిలుగా మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ వైకాపా ఇంచార్జ్ మళ్ళా విజయప్రసాద్ పాల్గొని ముఖ్యమంత్రి జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమం, పరిపాలన రాజధానిగా విశాఖ, సచివాలయ వ్యవస్థపై, రానున్న కాలంలో జగన్ చేపట్టనున్న కార్యక్రమాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా కార్పోరేటర్ అభ్యర్థులు పుర్రిసురేష్, పి.వి.సురేష్, వార్డు అధ్యక్షులు జీవిఎస్ఎన్ రాజు, మాజీ కార్పోరేటర్లు పిల్లా కన్నబాబు, ముఖ్యనాయకులు ఉద్దాబాస్కరరావు, కొల్లి నూకరెడ్డి, మహిళా నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

60వ వార్డులో... వార్డు పరిధిలోని శ్రీహరిపురంలో వార్డు కార్పోరేటర్ అభ్యర్థి పి.వి.సురేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని పశ్చిమ వైకాపా ఇంచార్జ్ మళ్ళా విజయప్రసాద్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకలు ఉద్దాబాస్కరావు, అనిల్, పూడిమల్లేశ్వరావు, పొట్టిమూర్తి, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

59వ వార్డులో...వైకాపా పార్టీకార్యాలయంలో జగన్ పుట్టిన రోజులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీకేక్‌ను కట్ చేసి జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసారు. వార్డు వైకాపా అద్యక్షుడు పుర్రి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైకాపా నేత మళ్ళా విజయప్రసాద్ పాల్గొని కేక్ ను కట్ చేసి జగన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డువైకాపా కార్పోరేటర్ అభ్యర్థి పూర్ణశ్రీ వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'సేవారత్న' అవార్డు గ్రహీత
# ఉబ్బెటికి జివియంసి కమిషనర్ సృజన అభినందనలు



గాజువాక: గిరిజన ప్రాంతానికి చెందిన ఉబ్బెటి రామకోటేశ్వరరావుకు అవార్డు రావడం పట్ల విశాఖ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జి.సృజన అభినందినలు తెలిపారు.విశాఖ గిరిజన ప్రాంతంలో రిటైర్డ్ ప్రదాన ఉపాధ్యాయుడు ఉబ్బెటి రామకోటేశ్వరరావు సేవలను గుర్తించి,గ్లోబల్ పౌండేషన్ అధ్వర్యంలో విశాఖ గురుద్వారా దగ్గర పౌర గ్రంథాలయ లో సోమవారం ఉదయం "సేవ రత్న" స్టేట్ అవార్డు స్టేట్ మీడియా చైర్మన్ సన్ ముర్తి,సినియర్ జర్నలిస్టు గౌరిశంకర్, పౌండేషన్ ప్రెసిడెంట్ కే.కృష్ణమూర్తి,విశాఖ ఆంధ్రయూనివర్సిటీ ప్రొఫెసర్ వర ప్రసాద్ చేతులు మీదుగా రిటైర్డ్ ప్రదాన ఉపాధ్యాయుడు ఉబ్బెటి రామకోటేశ్వరరావుకు అవార్డు అందజేశారు,జీవీఎంసీ కమీషనర్ జి.సృజన మాట్లాడుతూ రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఉబ్బెటి రామకోటేశ్వరరావు గిరిజన ప్రాంతాల్లో 38 సంవత్సరలు విద్య రంగానికి ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకాలుగా రొడ్డు సౌకర్యం లేని పాఠశాలలో ఇప్పుడు పని చేస్తున్న ఐఏఎస్ అధికారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునరావాస కమిషనర్ తమర్భ బాబురావు నాయుడు (ఐఏఎస్) ఉపాధ్యాయుడు గా పని చేస్తున్న సమయంలో ఉబ్బెటి రామకోటేశ్వరరావు,బాబురావు నాయుడు ఇద్దరు కాలినడకనతొ వెళ్లి మంచి సేవలు అందించి విద్యార్థులకు మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలలో మంచి పేరు తీసుకొచ్చారని గుర్తుచేశారు. డిశంబర్ నెల 13 తెదీన మదర్ థెరిస్సా సేవా సంస్థ గురు బ్రహ్మ ఆణిముత్యం రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నారు. అవార్డు రావడం గిరిజన ప్రాంత ప్రజలు విద్యార్థులే ఆదర్శం మని విశాఖ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి డాక్టర్ జి.సృజన,జి.నిరీక్షణరావు ఉబ్బెటి రామకోటేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు.

## యంబిబియస్ సీటును పొందిన విద్యార్థినికి అభినందనలు



గాజువాక : ఎంబిబిఎస్ పరీక్షలో ర్యాంకు సాధించి రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (శ్రీకాకుళం) లో మెడికల్ సీటు ను కైవసం చేసుకున్న కె.జెన్నీఫర్ ప్రైసీ నీ విశాఖ స్టీల్ ప్లాంట్ ఎంఎంఎస్ఎం విభాగం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రతినిదులు అభినందించారు. సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జెన్నీఫర్ ప్రైసీ నీ బొకే, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మెడికల్ సీట్ ను కైవసం చేసుకున్న జెన్నీఫర్ ప్రైసీ భవిష్యత్ లో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిదులు ఐ.చిట్టి బాబు, ఆర్.చిన్నయ్య, నతానియల్, ఎన్. శ్యామలరావు, బి.రాజు, ఎం.కృష్ణా రెడ్డి, ఆర్.సూరిబాబు, జి.ఆనంద్,ఆర్.వి ప్రసాద్, ఎం.సుబ్బారావు, కె.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 'కోటి తులసి పూజ'నందు పాల్గొన్న ఋత్వికులకు దీక్ష వస్త్రములు సమర్పించిన నరేష్



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు లోక కళ్యానార్థము, రాష్ట్ర మంతయు సస్య శ్యామలంగా ఉండుటకు గాను మరియు సువృష్టి, అన్న సమృద్ధి, పాడిపంటలు వృద్ధి, ద్రవ్య,ధన సమృద్ధి,పుత్ర,పౌత్రభివృధి, మొదలైన సకల సౌభాగ్యములు సర్వులకు సమకూరు నిమిత్తం ది.16.12.2020 వ తేది నుండి ది.25.12.2020 వరకు నిర్వహించు...

'కోటి తులసి పూజ' నందు పాల్గొన్న ఋత్వికులకు...

విశాఖపట్నం కు ఓ. నరేష్ దీక్ష వస్త్రములను బహుకరించారు.

## సంక్షేమం, అభివృద్ధి జగనన్న లక్ష్యం


### వైసీపీ నాయకులు రమణ




కొయ్యూరు : కొయ్యూరు మండలం కొండగోకిరి గ్రామ సచివాలయం నందు ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు అప్పన వెంకటరమణ మాట్లాడుతూ సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు దూసుకుపోతున్న జగనన్న మరెన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలన్నారు. అలాగే రాబోయే రోజుల్లో మళ్లీ ముఖ్యమంత్రి జగనన్న గెలుపు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అప్పారావు, కాళ్ల వనుంబాబు, బండి సుధాకర్, రామ్మూర్తి, ముసిలినాయుడు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి

### నర్సీపట్నం రూరల్ సిఐ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న నర్సీపట్నం రూరల్ సిఐ శ్రీనివాస్

నాతవరం : చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని నర్సీపట్నం రూరల్ సిఐ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సాయంత్రం నాతవరంలో ప్రజలతో సమావేశమయ్యారు. ఇటీవల కాలంలో డ్రగ్స్ వాడకం యువకుల్లో బాగా పెరిగిందన్నారు. యువత డ్రగ్స్‌కు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు రోడ్డున పడుతున్నారన్నారు. సమాజానికి, కుటుంబానికి ఉపయోగపడాల్సిన యువత డ్రగ్స్‌కు అలవాటు పడి దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారన్నారు.

డ్రగ్స్‌ను అరికట్టేం దుకు ప్రభుత్వం అనేక రకమైన చర్యలు చేపడుతుందన్నారు. దీనిని నిరోధించేందుకు అందరం కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్సై జె.రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోవిడ్ వారియర్స్ హక్కుల పోరాట సమితి

### మొదటి రోజు రిలే నిరాహారదీక్షలు ప్రారంభం




పాడేరు : కోవిడ్- వారియర్స్ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కోవిడ్ స్టాఫ్ స్థానిక పాడేరు ఐటిడిఎ వద్ద నిరాహార దీక్షలు ప్రారంభించటం జరిగింది. ఈ దీక్షలు సీపీఐ నాయకులు గొంతిన నూకి నాయుడు ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు తన్నీరు సింగరకొం డ గారు, కోవిడ్ వారియర్స్ హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు అమర్, ఏఐవైఎఫ్ పాడేరు మండల అధ్యక్ష,కార్యదర్శులు గండేరు జీవన్ కుమార్, కిముడు మున్నా లు పాల్గొని కో వారియర్స్ హక్కుల పోరాట సమితి అధ్యక్ష, కార్యదర్శులు పి. దుర్గ,ఐ. రోజా లకు మరియు వారి నాయకత్వనికి మెడలో పూల మాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోవిడ్ వారియర్స్ హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు అమర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో కోవిడ్ స్టాఫ్ నర్స్ లను నియమించి నాలుగు నెలలు గడిచిన తర్వాత అర్ధంతరంగా విధుల్లో నుండి తొలగించటం జరిగిందని అలానే వీరికి ఒక్క నెల కూడా జీతాలు చెల్లించకుండా వీరిపట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యాన్ని చూపించింది అని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి మరి వీరు వైద్య సేవలు అందించారని అత్యంత భయంకరమైన పరిస్థితుల్లో కూడా వీరు ముందుకు వచ్చారు.ప్రభుత్వం పూర్తిగా వీరికి పి.పి కిట్లు,మాస్కు,గ్లౌజ్స్ లు సరిపడా అందించలేఖపోయిన వీరు ఎంతో ధైర్యంతో వైద్య సేవలు అందించారని అన్నారు.అలాంటి వారి పట్ల ప్రభుత్వం చిత్త శుద్ధి లేకుండా వ్యవహరించటం అనేది సరైన విధానం కాదని అన్నారు.కనుక తక్షణమే వీరికి జీతాలు చెల్లించాలని వీరిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోవిడ్ వారియర్స్ హక్కుల పోరాట సమితి అధ్యక్ష,కార్యదర్శులు పి.దుర్గ, ఐ.రోజా మాట్లాడుతూ మేము మారుమూల గిరిజన ప్రాంతాల నుండి ఇక్కడ విధుల్లో చేరటానికి వచ్చామని పాడేరు లో 50000 కి పైబడి అడ్వాన్స్ కట్టి వేలాది రూపాయలు అద్దెలు కట్టి మరీ మేమువిధుల్లోకి సకాలంలో విధుల్లోకి వెళ్లి మా బాధ్యతగా కోవిడ్ రోగులకు వైద్య సేవలు అందించామన్నారు.అలాంటి మాకు ఒక్క నెల కూడా జీతం ఇవ్వలేదని మా అవసరం తీరిపోయినట్టు అర్ధంతరంగా విధుల్లోనుండి తీసేశారు అని అన్నారు. కాబట్టి మాకు తక్షణమే జీతాలు చెల్లించి విధుల్లోకి తీసుకొని మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.ప్రభుత్వం స్పందించే వరుకు మా పోరాటం విరమించేది లేదని అన్నారు.ఈ దీక్షల్లో కో వారియర్స్ హక్కుల పోరాట సమితి సహాయ కార్యదర్శులు శ్రీదేవి,ఎస్. గిరిజ,వి. నాగ మల్లేశ్వరి, ఉపాధ్యక్షులు పి. రూప,ఏ.వెంకట లక్ష్మి,టి. వెంకట లక్ష్మి, లావణ్య,చామవతి,ఝాను, కాంతా,భ్యులా , శాంతి కుమారి,దివ్య కుమారి,కృష్ణ వేణి,శివ రత్న కుమారి,మాధవి,మమత,సునందని,ప్రమలిని అరుణ తదితరులు పాల్గొన్నారు.



బీచ్ రోడ్, టౌన్ హల్ లో సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సౌత్ టిఎల్ఎఫ్ లీడర్ బెహరా వెంకటరత్నంలి(38వార్డ్ ) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, నిరుపేద మహిళలకు పండ్లు, బియ్యం విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ పంపిణీ చేశారు.

## మేడ పాటి రవీంద్ర కృషితో బీజేపీ మరింత బలోపేతం



గాజువాక : విశాఖ పార్లమెంట్ బీజేపీ అధ్యక్షుడు మేడ పాటి రవీంద్ర పార్టీకి అందిస్తున్న సేవలతో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని గాజు వాక నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సింగరావు పేర్కొన్నారు. విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మేడపాటి.రవీంద్ర జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. సోమవారం జరిగిన ఈ వేడుకలో కెఎన్ఆర్ పాల్గొని ఆయనకు పుష్ప గుచ్చాన్ని ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గాజువాక నియోజకవర్గ 72వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సిరసపల్లి .నూకరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు దీనంకొండ. కృష్ణంరాజు ,76వ వార్డు అధ్య క్షుడు బొండా. అచ్చిబాబు, విశాఖ పచ్చిమ నియోజకవర్గ కన్వీనర్ స్వామి నాయుడు, దక్షిణ నియోజకవర్గ కన్వీనర్ రాం కుమార్,ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు,48వ వార్డు అధ్యక్షులు పాలిమేర శ్రీను తదితరులు ఉన్నారు.

## చెట్టును ఢీకొన్న కారు.. ఇద్దరికి గాయాలు

మాకవరపాలెం : చెట్టుకు కారు ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిచారు.

# కార్మిక, కర్షక,రైతు పక్షపాతి సీఎం వైఎస్ జగన్

- నరసన్నపేట నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

దేవాలయాల్లో ప్రత్యేక పూజలు - భారీ రక్తదాన శిబిరాలు

- ముఖ్య అతిథిగా హాజరై పుట్టినరోజు వేడుకలు ప్రారంభించిన యువ నాయకుడు ధర్మాన కృష్ణ చైతన్య




*పుట్టిన రోజు సందర్భంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్.*

నరసన్నపేట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కార్మిక,కర్షక,రైతు రాజ్యం నడుస్తోందని సీఎం వై ఎస్ జగన్ వీరందరి అభివృద్దే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని నరసన్నపేట నియోజకవర్గ యువ నాయకుడు ధర్మాన కృష్ణ చైతన్య (చిన్నబాబు) పేర్కొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సదర్భంగా నరసన్నపేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో అభిమానులు కార్యకర్తల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణ చైతన్య (చినబాబు ) భారీ కేక్ను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో భారీ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా పాల్గొని 270 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలను ఉద్దేశించి ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు దేవుని దివేనలు, ప్రజలు ఆశీస్సులే బలంమని అందరు బాగుండాలని ప్రతి ఇంట సుఖ సంతోషాలు నింపాలనే సదుద్దేశంతో నిండైన మనుస్సుతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న జన హృదయనేత జగన్ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో నరసన్నపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరంగి మురళీధర్ ధర్మాన రామలింగం నాయుడు, చింతు రామారావు, కె సి హెచ్ గుప్త, రాజాపు అప్పన్న,పంగ బావాజీ నాయుడు, చీపురు కృష్ణ, పాగోటి రాజారావు, సూరంగి నర్సింగరావు, మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





55 వార్డ్ లో యరంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యం లో వైయస్ జగన్ మెహన్ రెడ్డి జన్మదిన వేడుకులు ఘనం గా జరిగాయి. ఈ కార్యక్రమం లోక కె.వి.న్ శశికళ కె.పి రత్నాకర్ జె. గోవింద్ గంగా మహేష్ యన్.శంకర్ డి.అప్పారావు యన్ అప్పల రాజు సూర్య చిన్నారావు ఆనంద్ కొండలరావు రమణ పాల్గొన్నారు.

# విశాఖ ఉత్తర పార్టీ కార్యాలయంలో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- కెకె రాజు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ విజయసాయిరెడ్డి










సీతమ్మధార : సోమవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజ కవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులు రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనా రాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కె కె రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదా న శిబిరం సందర్శిం చారు.

రక్తదానం చేసిన పలువురికి ధ్రువపత్రాలు అందించారు.

అనంతరం కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 73 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ఏ నాయకుడు చేయని విధముగా మన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక రకాలుగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రపంచ దేశాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూసేలా అభివృద్ధి చేసి ప్రజలు ఆదరణ చురగొన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఎస్ ఏ రెహ్మాన్, తైనాల విజయకుమార్, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు , రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు,బి సి. కార్పొరేషన్ డైరెక్టర్ లు, మహిళలు ,కార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకుల తో ఆశీర్వచనం ఇప్పించిన టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా విశాఖ నగర వైకాపా అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విశాఖ నగర పార్టీ కార్యాలయం (మద్దిలపాలెం) లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో రాష్ట్రపర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు ,విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, ఎమ్మెల్యేలు, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, హలో అనుబంధ సంఘాల నాయకులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, మరియు పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సీఎం జగన్మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీ విజయసాయిరెడ్డి .

## విశాఖ ఎంపీ కార్యాలయం లో ఘనంగా సీఎం వై ఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు

- జాతీయ స్థాయిలో కీర్తి గడించిన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి
- జన్మదిన వేడుకల్లో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ప్రముఖ ఆడిటర్ జీ వెంకటేశ్వరరావు




విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు లా సన్స్ బే కాలనీ పార్టీ కార్యాలయం లో ఘనం గా జరిగాయి. విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ , ప్రముఖ ఆడిటర్ జీ వెంకటేశ్వరరావు లు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు ఇరువురూ మాట్లాడుతూ యువ నాయకుని పరిపాలనలో రాష్ట్రం సుభిక్షం గా ఉన్నాదని కితాబిచ్చారు. ఇప్పటికే దేశంలోనే అత్యుత్తమ సీ ఏం లలో జగన్ కి స్థానం లభించడమే ఇందుకు నిదర్శన మన్నారు. ఈ కార్యక్రమంలో కార్పో రేషన్ ఛైర్మన్ వెలమ నెక్కల నాయుడు బాబు మత్స్య కార కార్పో రేషన్ ఛైర్మన్ పేర్ల విజయ చందర్ , ఆళ్ళ శివ గణేశ్, తిప్పల వంశీ రెడ్డి, జీలకర్ర నాగేంద్ర, భాషా , కాంతారావు , నిడదవోలు సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.



14 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి కటారి అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో హ్యాపీ బర్త్ డే టూ యూ సీఎం సార్ అంటూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ కేకును ప్రదర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com